




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 16 అక్టోబర్ 2025


# సంగారెడ్డిలో ఎన్ఓసీల దందా!

**పోతిరెడ్డిపల్లిలో 500 కోట్ల ప్రభుత్వ భూములు హంపట్ 76 ఎకరాలు మాయం!**

**నల్లచెరువు, మాసానికుంట వాగు కాలువలపై అక్రమ నిర్మాణాలు**

**నక్షబాటను వదిలి ఇష్ట రాజ్యంగా రోడ్లు..**

**ఫిర్యాదులపై కలెక్టర్ మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది**



**కంది మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కంది పోతిరెడ్డిపల్లి, నల్లచెరువు, మా సానికుంట వాగు పరిసరాల్లో ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్



మిగతా 2 లో..

# వివేక్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**విద్యార్థి మృతి విషయంలో రాజకీయం మానండి.**

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను**

**సందర్శి ంచిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి వివేక్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి వివేక్ ఘటనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పది రోజుల క్రితం తోటి పిల్లలతో ఆడుకుంటూ విద్యార్థి

మిగతా 2 లో..

# పట్టపగలు దారిదోపిడి

**మెదక్ ,బొడ్మెట్ పల్లి ప్రధాన రహదారిపై ఘటన..**

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

బంగారం ఇంత మొత్తంలో మెడలో వేసుకు తిరుగుతే దొంగలు ఎత్తుకెళ్తారు జాగ్రత్త అంటూ భార్యాభర్తల దృష్టి మరల్చి దుండగులు దారి దోపిడీకి పాల్పడిన సంఘటన మెదక్ బొడ్మెట్ పల్లి ప్రధాన రహదారిపై మండల పరిధిలోని కొత్తపల్లి బ్రిడ్జి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితులు,పాపన్నపేట ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు మండల పరిధిలోని నాగుసానిపల్లి గ్రామానికి చెందిన



మిగతా 2 లో..

# ఉపాధ్యాయురాలి ఇష్టరాజ్యం బడికి తాళం

**- పంతులమ్మకు రాష్ట్ర ఉన్నత శాఖ డైరెక్టర్ అండదండలు ఉన్నాయని ఆరోపణలు**

**రేగోడు మేజర్ న్యూస్:**

నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన పంతులమ్మ .. ప్రౌఢ దశలోనే విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం



# సైలెంట్ మోడ్‌లో భాజపా

**కొండాపూర్, మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వేడెక్కుతున్నా, భారతీయ జనతా పార్టీ మాత్రం ఇప్పటివరకు మౌనవ్రతంలోనే ఉంది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక, ప్రచార ప్రణాళికల్లో

మిగతా 2 లో..

# సంగారెడ్డిలో ఎన్ఓసీల దందా!



(మొదటి పేజీ తరువాయి..)

మాఫియాకు స్వర్గధామంగా మారాయి. భూకబ్జాలు, నకిలీ ఎన్ఓసీలు, నక్షబాటలో మార్పులు ౦ ఇవన్నీ పచ్చిగా జరుగుతున్నా అధికారులు కనీసం దృష్టి పెట్టడం లేదు.ప్రభుత్వ భూముల విలువ 500 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.నేటికీ సుమారు 76 ఎకరాల భూములు రికార్డుల్లో లేకుండా మాయమయ్యాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నక్షబాటలో మార్పులు వాగులపై బిల్డింగ్‌లు

పోతిరెడ్డిపల్లి సర్వే నంబర్లు 152, 153, 154, 155, 49, 72 పరిధిలో నక్షబాటలో ఉన్న వాగులు, కాలువలు, చెరువుల పక్క భూములపై పక్కా నిర్మాణాలు జరిగి పోతున్నాయి.ప్రభుత్వ అనుమతి లేకుండా మాసని కుంట వాగు పై రోడ్డు నిర్మాణం జరుగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్ఓసీలు ఎవరి చేతిలో?**

రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అర్హతలు లేకుండా తప్పుడు పత్రాలతో ఎన్ఓసీలు పొందుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"ఎవరు దరఖాస్తు పెట్టినా విచారణ లేకుండానే భూములకు ఎన్ఓసీలు ఇస్తున్నారు" అని రైతులు అంటున్నారు.ఇదంతా అధికారుల నిర్లక్ష్యంతోనే సాధ్యమవుతోందని స్థానిక ప్రజలు మండి పడుతున్నారు.

**ఫిర్యాదులు కానీ స్పందన లేదు**

ఈ అక్రమాలపై పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రజల్లో ఆవేదన నెలకొంది.

"ప్రజా ఆస్తులు కాపాడాల్సిన వారు నిర్లక్ష్యం చేస్తే ఇక భవిష్యత్తు భూములు ఎలా కాపాడతాం?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.రైతుల డిమాండ్భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలిప్రతి పౌరుడికి భూ పత్రాలపై అవగాహన కల్పించాలి సామాజిక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి పోతిరెడ్డిపల్లిలో ప్రభుత్వ భూముల అక్రమాలపై లోకాయుక్త దర్యాప్తు జరపాలి

***"సీఎం జోక్యం అవసరం"***

ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దృష్టి సారించి, ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు చేపట్టాలని ప్రాంత రైతులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## పట్టపగలు దారిదోపిడి

(మొదటి పేజీ తరువాయి..)



భూసనేల్లి కిషన్ అతడి భార్య ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త మణెమ్మ ఇరువురు కలిసి తమ బంధువుల వద్దకు ఒక విందుకోసం టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి స్కూటీపై బయలుదేరారు. కొత్తపల్లి బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా బైక్ పై వచ్చిన ఇరువురు దుండగులు వారిని ఆపి మేము పోలీసులమని , ఇంత నగలు వేసుకొని తిరగడం భావ్యం కాదని వారికి నచ్చ చెప్పారు , వాటిని తీసి ముల్లె కట్టి డిక్కీలో వేసుకోమని చెప్పడంతో, మానెమ్మ తమ మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు , రెండు తులాల బంగారు గుండ్లను కర్చీఫ్లో కట్టి డిక్కిలో వేశారు, ఇదే అదనుగా భావించిన దుండగులు వారిని మైమరిపించి ఆ నగలను దోచుకొని పారిపోయారు, కొద్ది దూరం వారు వెళ్లిపోయాక, బాధితులు డిక్కిలో చూసుకొని లబోదిబోమన్నారు, వెంటనే పాపన్నపేట పోలీస్ స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేశారు, ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. పట్టపగలు ప్రధాన రహదారిపై దోపిడీ జరగడంతో ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## సైలెంట్ మోడ్‌లో భాజపా

(మొదటి పేజీ తరువాయి..)

బిజీగా ఉండగా, భాజప మాత్రం ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైందికాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచార తాకిడి భాజపా నిశ్శబ్దంమండలంలోని ప్రధాన గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థుల వేట ముగించుకుని ప్రచారంలో మునిగిపోయాయి.కానీ భాజపా మాత్రం ఇంకా "ఎవరిని పెట్టాలి, ఎలా పోటీ చేయాలి" అన్న ఆలోచనలోనే ఉందని పార్టీ వర్గాల సమాచారం.

పార్టీ నేతల మౌనం వల్ల కార్యకర్తల్లోనూ గందరగోళం నెలకొంది

భాజపా నాయకత్వం వ్యూహం ఏంటి?

"మండలంలో పార్టీ బలం తక్కువగా ఉందనే కారణంగా,భాజపా అసంతృప్త నేతల వేటలో ఉంది,"అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో టికెట్లు దక్కని నేతలను భాజపలోకి తీసుకురావాలనే యోచనలో ఉందని ప్రచారం

హైకోర్టు తీర్పు తర్వాతే భాజపా కదలికలు?

ఇటీవల వెలువడబోయే స్థానిక సంస్థల రిజర్వేషన్లపై కోటు తీర్పు తర్వాత భాజపా వ్యూహాత్మకంగా కదిలే అవకాశం ఉందని పార్టీ లోపలి వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ స్పష్టమైన వెంటనే భాజప యాక్టివ్ అవుతుందా లేదా? అన్న ప్రశ్న మండలంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది

'సైలెంట్ గేమ్'లో భాజపా రాజకీయాల్లో కొత్త ఎత్తుగడ?

కొంతమంది విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం,

"భాజపా సైలెంట్‌గా ఉండడం కూడా వ్యూహమే.ఇతర పార్టీల అంతర్గత కలహాలు బయటపడిన తర్వాత బలహీన స్థానాల్లో తన అభ్యర్థులను ప్రవేశపెట్టాలని భావిస్తోంది,"

అని చెబుతున్నారు.



## వివేక్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)



వివేక్ ప్రమాదవశాత్తు మృతి చెందడం దురదృష్టకరమన్నారు.విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది, కానీ ఇంకా మరేదైనా కోణం ఉందా అనే విషయంపై విచారణ జరుగుతోందన్నారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందే సహాయం తప్పకుండా చేస్తామని, విద్యార్థి మృతిని రాజకీయం చేయొద్దని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకులాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, అక్కు శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన విభూతి జ్యోతి (40) గత రెండు రోజుల క్రితం మనస్థాపంతో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఆయన సన్నిహితుల ద్వారా మృతు రాలి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్,సామల మహేష్, పెద్ద పైడి రాజిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి ఇష్టరాజ్యం బడికి తాళం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకారం ప్రతి ఒక్కరు చదువుకోవాలని చట్టం చెబుతున్నా.. విద్యార్థుల హక్కులను కాల రాస్తున్నారు. రాష్ట్రస్థాయి విద్యాశాఖ డైరెక్టర్ అండదండలతో ఆ పంతులమ్మ ఇష్ట రాజ్యానికి అంతులేకుండా పోయింది. జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఆమె ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. ఫలితంగా పేద గిరిజన విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. మెదక్ జిల్లా రేగోడు మండలంలోని రంజాన్ నాయక్ తండాలో గతంలో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. ఇందులో సుమారు 15 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. 2023 సెప్టెంబర్ 3న ఒక మహిళా టీచర్ విధుల్లో చేరారు. విధుల్లో చేరిన వెంటనే రెండేళ్లపాటు డిప్యూటేషన్ వెళ్లడంతో రెండేళ్లపాటుగా బడికి తాళం పడింది. బడిని తెరిపించాలంటూ జనవరి నెలలో సూర్య దినపత్రిక కథనం ప్రచురితం చేసింది. అయినా ప్రభుత్వం స్పందించలేదు. ఈ సంవత్సరం పాఠశాలలో పూనమ్ ప్రారంభమైనా రంజాన్ నాయక్ తండా పాఠశాల మాత్రం తెరుచుకోలేదు.రంజా నాయక్ తండా పాఠశాల టీచర్ ఈ సంవత్సరం సెప్టెంబర్ 4న మళ్లీ తిరిగి వీధిలో చేరారు. విధుల్లో చేరినా బడిని మాత్రం తెరవలేదు. పిచ్చి మొక్కలతో పాఠశాల సమీపం అపరిశుభ్రతగా మారింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్పించాల్సిన పాఠశాల పంతులమ్మ.. సంబంధిత అధికారులు.. నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని నెల నెల వేతనాలు ఇస్తున్నా .. బడికి రాని పంతులమ్మ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఆమెకు వత్తాసు పలకడం పట్ల అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో విద్యా శాఖ డైరెక్టర్ అండదండలతో పాఠశాలలకు రావడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండేళ్ల పాటు రంజాన్ నాయక్ తండా పాఠశాలకు తాళం పడి ఉన్నా.. పాఠశాల నిధులు మాత్రం డ్రా చేసినట్లు తెలుస్తోంది. పాఠశాల తెరుచుకోకపోయినా.. మెయింటెనెన్స్ నిధులు ఎలా డ్రా చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ ప్రసాద్ ను వివరణ కోరగా.. రెండేళ్ల పాటు డిప్యూటీషియన్ పై వెళ్లి వచ్చి మళ్లీ తిరిగి వీధిలో చేరారని తెలిపారు. మళ్లీ లీవ్ లెటర్ ఇచ్చి వెళ్లారని చెప్పారు. దాంతో పాఠశాలకు తాళం వేసే ఉందని, సెలవు అయిపోయి తిరిగి వచ్చిన తర్వాత బడిని తెరిపిస్తామని చెప్పారు. పాఠశాల గ్రాంట్ పంతులమ్మ ఉన్నప్పుడే డ్రా చేశారని ఆయన పేర్కొన్నారు.

# ఎండు గంజాయి పట్టివేత

## 260కిలోల ఎండు గంజాయి, రూ.17,500నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల త నిఖీ చేయగా రెండు వాహనాలపై అనుమానం రావడంతో ఆపి తనిఖీ చేయగా అందులో 260కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించి విచారించగా గంజాయి సరఫరా దారుడు ఒరిస్సా రాష్ట్రం గంజామ్ జిల్లాకు చెందిన రాజ్ కుమార్ చెప్పిన విధంగా గంజాయి అక్రమ రవాణా చేస్తూ, మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు నిందితులైన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పిటారా పరిచ్చా. దేవిడ్ పాళ్, ధరంఛంద్ పైక్, సంజీవ్ కుమార్ పరిచ్చాలు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్ న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బంది, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ పరితోష్ పంకాజ్ అభినందించారు.

## ఆడపిల్లకు ఉచిత చదువుకు భరోసా

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నల్లంపల్లి గ్రామానికి చెందిన బర్దిపురం లక్ష్మి కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది, వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారికి ఇద్దరు కూతుళ్లు కాగా వారి చదువు మధ్యలోనే ఆగిపోకూడదనే ఉదేశ్యంతో విషయం తెలుసుకున్న జంమ్గి (కె) చౌరస్తాలో గల శ్రీవివేకానంద ఉన్నత ప్రైవేటుపాఠశాల యాజమాన్యం ఒక కూతురిని 10వ తరగతి వరకు ఎటువంటి ఫీజు లేకుండా చదివించే బాధ్యత తీసుకుంది,ఈ సందర్భంగా ఆ పాపను 1వ తరగతిలో చేర్చుకోవడం జరిగింది, పాపతమ పాఠశాలలో చదివినన్ని రోజులు మాయొక్క పూర్తి సహాయసహకారం ఉంటుందని కరస్పాండెంట్ పట్లోళ్ల విఠల్ తెలిపారు ఉన్నత పాఠశాల యాజమాన్యం,కరస్పాండెంట్ పట్లోళ్ల విఠల్ కు వారి కుటుంబ సభ్యులు, పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల శివశక్తి కమిటీని బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు అధ్యక్షతన జహీరాబాద్ శివశక్తి ఉపాధ్యక్షుడు వెంకటేశం సమక్షంలో ఎన్నుకున్న రాయికోడ్ మండల కమిటీ అధ్యక్షుడిగా సిరూర్ గ్రామస్థుడు గణేష్,ఉపాధ్యక్షుడిగా పి.తుకారం(అల్లాపూర్),ప్రధాన కార్యదర్శిగా ఎ.బస్వరాజ్ (ఇటికేపల్లి),కార్యదర్శులుగా శివశంకర్ (రాయికోడ్), ప్రభు(మహబాత్ పూర్), ఐ.చంద్రకాంత్ (రాయికోడ్),ట్రెజరర్ గా ఎం.దుర్గయ్య (మహ్మదాపూర్), సలహాదారులుగా గారెల రవికుమార్, మామిడిపల్లి విశ్వనాథ్,జి.అంజయ్య ను ఎన్నుకున్నారు.

## బొల్లారంలో శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి, వి.నిహారిక వరప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రముఖులు కొత్వాల్ కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.




## కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని (డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



పటాన్చెరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు : కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపిక కార్యక్రమం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హొటల్ లో నిర్వహించబడింది.సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సెక్రటరీ సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ జరిత జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు నాయకులతో సమీక్ష జరిపారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ– అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు.పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## పశువులకు టీకా మందు ,కార్యక్రమ శిబిరం.

**వట్టుపల్లి ,సూర్యా మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని దేవనూరు గ్రామపంచాయతీ పరిధిలోగల పశువుల దావకానయందు తేదీ 15. 10. 25 నుండి ,తేదీ 14బి 11బి 25 వరకు పశువులకు టీకా మందు కార్యక్రమ శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి దివ్య తెలిపినారు. వర్షాల కారణంగా పశువులకు విచ్ఛిన్నమైన సూక్ష్మజీవుల ద్వారా వివిధ వ్యాధులు సోకనున్నాయి. వివిధ వ్యాధుల నుండి పశువులను రక్షించడానికి ,ఈ టీకా మందు కార్యక్రమం నిర్వహిస్తున్నాము. రైతులు గమనించి టీకా కార్యక్రమ శిబిరమును వినియోగించుకోగలరని డాక్టర్ దివ్య అన్నారు. హానికరమైన వ్యాధుల నుండి పశువులను రక్షించుటకు, పశువులలో శక్తి పెంచుటకు, ఈ టీకా మందులు పశువులకు ఇప్పించగలరు. తేదీ 15- 10 -25 నాడు 20 మంది రైతులు 84 పశువులకు టీకా వేయించినారు. ఈ టీకా మందు కార్యక్రమమునకు రైతులు సహకరించగలరని డాక్టర్ దివ్య కోరుచున్నారు.



# ఆటలతో ఆనందం... ఎస్ జి ఎఫ్ క్రీడోత్సవం...

**ఆరోగ్యం ఆనందం కలిసే క్రీడా వేడుకలు...**
**ప్రతిభ ప్రదర్శనకు ప్రేరణ... క్రీడా సంబరాలు...**
**16 నుండి 18 వరకు రాష్ట్ర స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలు...**
**రానున్న 33 జిల్లాల క్రీడాకారులు...**
**తొలిసారి రాష్ట్రస్థాయి క్రీడలు ఏర్పాటు పటాన్ చేరు లో....**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో...**






**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని మైత్రి మైదానంలో మూడు రోజులపాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలకు 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. 33 జిల్లాల నుండి 400 వందల మంది క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా సంబరాల్లో పాల్గొనబోతున్నారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలతో ఈ పోటీలు జరగనున్నాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడల పట్ల అత్యంత శ్రద్ధ కనబరిచే శాసనసభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు మైత్రి మైదానని సిద్ధం చేసాం అని ఆయన అన్నారు. తన సొంత నిధులతో క్రీడా పోటీలతో పాటు క్రీడాకారులకు ఉచిత వసతి భోజనం ట్రోఫీలు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నాం అని ఆయన తెలిపారు. గెలుపు కాదు పాల్గొనడమే విజయమన్న స్ఫూర్తి, ఆటలతో ఆనందం బలంలో భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి సామూహికతను పెంపొందించేందుకు ఎస్ జి ఎఫ్ క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడ పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడ అభిమానులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి క్రీడాకారున్ని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేల చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

# మనసుని గెలుచుకో.... జీవితాన్ని మార్చుకో

**మనసు ఆరోగ్యమే మానవ విలువ...గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు...**



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గీతం యూనివర్సిటీలో బుధవారం గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం 10 నుండి 16వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తుంది.ప్రపంచ మానసిక ఆరోగ్య విద్య అవగాహన సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బలమైన వాదనను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ దల్జిత్ కౌర్ మాట్లాడుతూ... ఆరోగ్యమైన మనసు అందమైన జీవితం, కలిగి ఉండాలి. పపంచం ఒక్కటిగా మానసిక ఆరోగ్యానికి అంకితం, ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల ద్వారా మనసు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తు చేయడం జరిగింది ఒత్తిడి ఆందోళన నిరాశ వంటి సమస్యలపై సమాజంలో చర్చకు వేదికగా ఈ వేడుకలు గీతంలో నిర్వహిస్తున్నాం. యోగ ధ్యానం కౌన్సిలింగ్ వంటి పద్ధతుల ద్వారా మానసిక ప్రశాంతత సాధించడానికి ప్రోత్సహించాలి. సోషల్ మీడియాలో మానసిక ఆరోగ్యం మన హక్కు అనే ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి, ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు కలిసి మానసిక ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి, ఇంగ్లాండ్ యొక్క టైం టు చేంజ్ ప్రచారం గురించి చెబుతూ మానసిక ఆరోగ్యాన్ని బలహీనత భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కోవటానికి స్వీయా కథలు భాషా సంస్కరణల ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని తాటిపల్లి గ్రామంలో నిర్మాణాలు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను పంచాయతీ అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. మంజూరైన ఇళ్లు బెస్‌మెట్ లెవల్‌కు చేరాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

## ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




బుధవారం లర్నింగ్ పై శిక్షణ సదాశివపేట పట్టణంలో గల జీనియస్ స్కూల్ లో భౌతిక శాస్త్రం టీచర్స్ కు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలియజేశారు. ఇందులో ముఖ్యం గా తరగతి గదిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఏ విధంగా ఉపయోగించాలి,ఎలక్ట్రానిక్ వలయాలలో ఆర్డియానో మైక్రో కంట్రోలర్ ని ఎలా ఉపయోగిస్తారో, డాటా సైన్స్ మరియు పైతాన్ లాంగ్వేజ్ గూర్చి వివరించాలన్నారు. దీని ద్వారా విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెంది సులభంగా పాఠ్యాంశాలను నేర్చుకోగలుగుతారన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్పీలుగా కాన్హోపాత్ర,శ్రీదేవీ, జీనియస్ స్కూల్ కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, భవిత కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు భౌతిక శాస్త్రం టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ యువ నాయకులు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బుధవారం నాడు హైదరాబాదులోని హరీష్ రావు నివాసంలో సదాశివపేట టిఆర్ఎస్ యువనాయకులు సాయి తేజ పాటిల్ , అభిషేక్ పాటిల్ ఆధ్వర్యంలో హరీష్ రావును కలిసి శాలువా వేసి, పుష్పగుచ్ఛం తో దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి తేజ అభిషేక్ లు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో ముందుండాలని, నేటి యువకులే రేపటి యువ నాయకులుగా రాజకీయాల్లో ఎదగాలని, సమాజ సేవలో ముందుండాలని హరీష్ రావు ప్రశంసించారన్నారు. ఈ కార్యక్రమంలో శరత్, గణేష్, మోసిన్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన వీరుడికి వందనాలు.... అబ్దుల్ కలాం జయంతి సంబరాలు...

### విజ్ఞాన దీపం కలాం ఆయన జయంతి స్ఫూర్తిదాయకం...కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశాభివృద్ధికి దారి చూపిన కలం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాం. మిస్సైల్ మాన్ స్ఫూర్తి మనందరికీ దారి చూపుతుంది అని ఆయన అన్నారు. భారత విజ్ఞాన విప్లవానికి మూలం కలాం,జయంతి వేడుకలు ఘనంగా,విద్యార్థుల్లో కలల శక్తి విజ్ఞాన పట్ల అసక్తిని రేపే కార్యక్రమాలు ఆయన నిర్వహించారు. అబ్దుల్ కలాం ఆత్మీయ సందేశాలతో మానవత విలువల పై ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, నరసింహారెడ్డి ,గూడెం మధుసూదన్ రెడ్డి, పృధ్విరాజ్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ,అశోక్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు ని కలిసిన

# గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు

### - గజ్వేల్ పట్టణ శాఖ చేపట్టిన కార్యక్రమాలను అభినందించిన ఎంపీ రఘునందన్ రావు



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

ఇటీవల బిజెపి గజ్వేల్ పట్టణ శాఖ చేపట్టిన కార్యక్రమాల అభినందించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. బుధవారం వారి నివాసంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ బిజెపి నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గజ్వేల్ లో బిజెపి అభివృద్ధిపై, పలు ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది అని తెలిపారు. త్వరలో గజ్వేల్ పట్టణ పరిధిలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, నాయకులు గడియారం రాజేశ్వరి చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలకై పోరాటం

### - జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025- 26 సంవత్సరపు ఎన్నికలు బుధవారం ఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో హెూరాహెూరీ పోటీలో జరిగినాయి. సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్ మిషన్ భగీరథ డిపార్ట్మెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్ చెబర్తి నర్సింలు, ఉపాధ్యక్షులు వీరబత్తిని జమున రాణి, ఆర్. రాంభాస్కర్, పోగుల రాజు, లగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ గజ్వేల్ హెల్త్ డిపార్ట్మెంట్, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి కె, ఎల్. శివరామకృష్ణ, పాము సందీప్, కోశాధికారి: రచ్చ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల సత్యనారాయణ నూతి రమేష్, ప్రచార కార్యదర్శి ఏనుగుపట్ల, రాజేంద్రప్రసాద్, ఆఫీసు సెక్రటరీ దండే అజయ్, ఈ సీ ,మెంబర్స్ పాశికంటి వాణి, రచ్చ దేవేందర్, వడ్లకొండ ప్రసాద్, బుల్లి మల్లేశం, దూడం వేణు, తాళ్ల మల్లేశం నూతనంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్ మాట్లాడుతూ... పద్మశాలీలు జిల్లాలో వివిధ హెూదాలో, వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్నారు వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్ములను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతా మన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు. పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే "వాట్సాప్ గ్రూప్" ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు. ఉద్యోగస్తుల అందరికీ "గ్రూప్ ఇన్సూరెన్స్" చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని, తాత్కాలిక ఉద్యోగులను కూడా మన సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు. సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలిపారు.

## వ్యాధి నివారణ టీకాల పంపిణీ ప్రారంభం



**జిన్నారం మేజర్ న్యూస్:**

పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని జిన్నారం పశు వైద్యాధికారి విశ్వచైతన్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 15వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. ఏటా ప్రభుత్వం పశువులకు రెండుసార్లు ఈ టీకాలు ఉచితంగా వేస్తుందని వివరించారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది అశోక్, బాబూలాల్, రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశువులకు గాలి కుంట టీకా మందు కార్యక్రమం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ మరియు ఇటికేపల్లి సంగాపూర్ కోడూర్ మండలంలో పరిధిలోగల పశువుల దావకానయందు తేదీ 15. 10. 25 నుండి ,తేదీ 14బి 11బి 25 వరకు పశువులకు టీకా మందు కార్యక్రమ శిబిరం నిర్వహిస్తున్నట్లు పశువైద్యధికారి డాక్టర్ పిజియస్ పాండ్యన్ తెలిపినారు. వర్షాల కారణంగా పశువులకు విచ్చిన్నమైన సూక్ష్మజీవుల ద్వారా వివిధ వ్యాధులు సోకనున్నాయి. వివిధ వ్యాధుల నుండి పశువులను రక్షించడానికి ,ఈ టీకా మందు కార్యక్రమం నిర్వహిస్తున్నాము. రైతులు గమనించి టీకా కార్యక్రమ శిబిరమును వినియోగించుకోగలరని డాక్టర్ పిజియస్ పాండ్యన్ తెలిపారు హానికరమైన వ్యాధుల నుండి పశువులను రక్షించుటకు, పశువులలో శక్తి పెంచుటకు, ఈ టీకా మందులు పశువులకు ఇప్పించగలరు. తేదీ 15- 10 -25 నాడు 41 మంది రైతులు పశువులకు 253 ఈ టీకా మందు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పశువు వైద్య సిబ్బంది డాక్టర్ పీజీఎస్ పాండియన్ ,యం ఎ హాలీం, విల్‌ం సుకెష్ పాల్, ఎల్ ఎస్ ఏ, శ్రీకాంత్, ఎల్ ఎస్ ఏ, దేవదాన్, గానీ , మైనో దిన్ , బసంతి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఆరోగ్యశ్రీ అసోసియేషన్ అధ్యక్షులు లగా శ్రీహరి.. కోశాదికారిగా సంతోష్ కుమార్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**





ఖమ్మం లో బుదవారం రోజున జరిగిన సమావేశం తెలంగాణలోని 33జిల్లా ల ఆరోగ్య శ్రీ డి ఈ ఓ ల సమక్షంలో సిద్దిపేట జిల్లా కు చెందిన దుబ్బాక ఆసుపత్రి ఆరోగ్య శ్రీ డి ఈ ఓ గా పనిచేస్తున్న కమటం శ్రీహరి ని రాష్ట్ర ఆరోగ్య శ్రీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని మన జిల్లాకు చెందిన గజ్వేల్ జిల్లా ఆసుపత్రి డి ఈ గా పని చేస్తున్న సంతోష్ కుమార్ ను రాష్ట్ర ఆరోగ్య శ్రీ డి ఈ ఓ ల కోశాధికారి గా ఏన్నుకోవడం జరిగిందని తెలిపారు. మమ్మల్ని ఏకగ్రీవంగా ఏనుకున్న ప్రతి ఉద్యోగి కి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి....



## మండల పశు వైద్యాధికారి సాజిద్ అలీ.....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని దూళ్మిట్ట మండల పశు వైద్యాధికారి ఎండి సాజిద్ అలీ అన్నారు. బుధవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశుసంపదకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. రైతులందరూ పశువులకు గాలికొంటూ వ్యాధి నివారణ టీకాలను వేయించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని పశువులు గాలికుంటు వ్యాధి పారిన పడకుండా పశువులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గోపాలమిత్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రామా కేర్ సెంటర్ ఏర్పాట్లలో భాగంగా ప్రభుత్వ దవాఖానకు ఆస్కీ బృందం

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**



కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులలో దురదృష్టవశాత్తు యాక్సిడెంట్ గురైతే అత్యవసర చికిత్స ద్వారా సేవ చేసేందుకు నేషనల్ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాట్లలో భాగంగా బుధవారం డాక్టర్ పూర్ణిమ నేతృత్వంలోని ఆస్కీ బృందం హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానను పరిశీలించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బంది మరియు పరికరాలను పరిశీలించి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డిని ద్వారా పూర్తి వివరాలను సేకరించారు. ట్రామా కేర్ సెంటర్ కోసం తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేసింది బృందం వచ్చిన విషయం తెలుసుకున్న స్థానిక సీనియర్ బిజెపి నాయకుడు దొడ్డి శ్రీనివాస్ పరిశీలన బృందాన్ని కలిసి త్వరలో హుస్నాబాద్ లో ట్రామా కేర్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చి మారుమూల హుస్నాబాద్ ప్రజలకు సేవలు అందించే విధంగా తమ రిపోర్టు అందించాలని కోరారు.

# హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

పట్టణంలో పలు అభివృద్ధి పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ హుస్నాబాద్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పర్యవేక్షించారు. డిఆర్ సిసి కంపోస్ట్ షెడ్ లను పర్యవేక్షిస్తూ చెత్త విభజనకు సంబంధించిన వాటిపై అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. బెజ్జంకి స్కూల్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అడిషనల్ కలెక్టర్ తో పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్, అసిస్టెంట్ ఇంజనీర్ పృద్విరాజ్ ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.మాధవి అన్నారు. బుధవారం నంగునూరు మండలం పాలమాకుల సొసైటీ పరిధిలోని ఆరు గ్రామాల్లో,నంగునూరు సొసైటీ పరిధిలోని ఐదు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ పి.మాదవి,ఏఓ గీత, పీఏసిఎస్ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389 లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2369 లు మద్దతు ధరను ప్రభుత్వ అందిస్తుందన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 న జరిగే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి



## బీసీ ఐక్య వేదిక పిలుపు

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని హుస్నాబాద్ బీసీ ఐక్య వేదిక పిలుపునిచ్చింది. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో బీసీ ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశం లో బీసీలకు స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ సాధించుటకు చేపట్టబోయే ఉద్యమాలపై చర్చ జరిగింది. రాష్ట్రములో బీసీ జేఏసీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితిల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమాలను విజయవంతం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశం లో 50 మంది కి పైగా పాల్గొన్నారు. కాంగ్రెస్, సిపిఐ, బీజేపీ, బిఎస్పి, బీసీ కుల సంఘాలు, జేఏసీ, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక హుస్నాబాద్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ గా మేకల వీరన్న యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశం మహాత్మా జ్యోతి బాపులే, సావిత్రి భాయి పులే, సాహుమహారాజు, అంబేద్కర్, పెరియార్, బీపీ మండల్, రామ్ మనోహర్ లోహియా సామాజిక విప్లవ కారుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. వారి ఆలోచన విధానంలో ముందుకు నడవాలని, బీసీ కులాలు ఒకే తాటిపైకి వచ్చి బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని ఐక్యవేదిక పిలుపు నిచ్చింది. ఈ బంద్ కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, చిరు వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, హొటల్స్, కిరాణా, బట్టల షాపులు, సినిమా టాకీస్ లు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ సర్పంచ్ కోహెడ కొమురయ్య, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య , బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ , వల్లపు రాజు , దండి లక్ష్మి ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్,ఓయూ జేఏసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, హుస్నాబాద్ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు పున్న సది, కోడం ప్రభాకర్, హాసన్, కోమటి సత్యనారాయణ, పోతారం ( ఎస్ ) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్, బీజేపీ పార్టీ హుస్నాబాద్ టౌన్ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, సిపిఐ నాయకులు గడిపే మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు ఇంద్రాల సారయ్య, బూర వెంకన్న గౌడ్,బైకని వెంకటేష్ యాదవ్, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,మెతుకు కొమురయ్య,యాదవ సంఘం నాయకులు, గొర్ల లింగయ్య, గొర్ల వెంకన్న, మేదరి సంఘం నాయకులు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పున్న సారయ్య, గౌడ సంఘం నాయకులు పూదరి రవీందర్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ , స్వర్ణకారుల సంఘం నాయకులు భూశంకరచారి, శాలివాహన సంఘం నాయకులు మొండయ్య,భీమయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కేశవేణి రమేష్, కాషబోయిన రవి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకురాలు పెట్టుగడి సాయి లక్ష్మి, ఏ ఐ వై ఫ్ నాయకులు జనగామ రాజకుమార్, పోలోజు రాజేష్, బీజేపీ నాయకులు వరయోగుల అనంత స్వామి, వెల్దండి సంతోష్, పిన్నోజు సంజీవ్, గొర్ల రాజ కొమురయ్య, పూదరి రామస్వామి గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్, మల్లేశం, బొమ్మ శ్రీశైలం, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు అధికారం

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది.**
**యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఇంట్లో ఓటు ఉందా లేదా తిరిగి చూడాలి.**
**రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ మేజర్ న్యూస్ :**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు అధికారం ఇవ్వాలని కొత్త విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకు రాలు జ్యోతి రాతోలే, చొప్పదండి ఎమ్మెల్యే సత్యంతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదవులు స్ట్రాంగ్ గా ఉండాలంటే పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పదవుల్లో ఉండడం గొప్ప కాదని కాంగ్రెస్ పదవుల్లో ఉన్న లీడర్ తమ బూతులో గెలవాలని అప్పుడే ఆ లీడర్ యొక్క బలం నిరూపణ అవుతుందన్నారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపాలని కార్యకర్తలకు సూచించారు. హైదరాబాద్ కు పురాన్ ఉన్నతాధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారని మృతదేహం మార్చురిలో ఉంచి వారం రోజులుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. 8 మంది అధికారుల పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటే కంటి తుడుపు చర్యగా కేవలం రాష్ట్ర డిజిపిని మాత్రమే తొలగించారన్నారు. బిఆర్ఎస్ బిజెపి కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారని దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. రాజకీయ లబ్ధికోసం కేటీఆర్ హరీష్ రావు టిరాజకీయ లబ్ధికోసం కేటీఆర్ హరీష్ రావు బిఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కారిపిస్తూ ప్రచారం చేస్తున్నారన్నారు. అనంతరం పట్టణంలోని అనభేరి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఓట్ చోరిపై భారీ ర్యాలీ చేపట్టారు. ఓట్ చోరిపై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్తరప్రదేశ్ బీహార్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలగించి ఓట్ చోరికి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. ఓట్ చోరికి పాల్పడుతున్న అంశాన్ని రాహుల్ గాంధీ ఈ దేశ ప్రజల ముందు ఉంచారన్నారు. ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాల్సింది పోయి రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా విచారణకు ఆదేశించే పరిస్థితి ఉందన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టామని ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని దేశంలో అధికారంలో ఉన్న పార్టీ మన ఓటు తొలగించే ప్రయత్నం చేస్తుందని నాలుగు రాష్ట్రాల్లో దొంగ ఓట్ల లెక్కించుకుని ఎన్నికల ఫలితాలు తారుమారు చేశారని యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఇంట్లో ఓటు ఉందా లేదా తిరిగి చూడాలని సూచించారు. ఓటు చోరీ జరిగిన దానిపై రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజవర్గంహుస్నాబాద్ నియోజవర్గంకు చెందిన ప్రజలంతా ఓటు చోరీపై సంతకాల సేకరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, పీసీసీ అబ్జర్వర్ అహ్మద్ నాసిర్, మచ్చ వరలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, మహమ్మద్ హసన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్, బూరుగు కృష్ణమూర్తి, వల్లపు రాజు, దుబాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# వైభవంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేటలోని పోచమ్మ గల్లీలో ముత్యాల పోచమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో వేద పండితులు అభిలాష్ శర్మ.. మహేష్ శర్మ . బ్రాహ్మణులు ఆలయ ధర్మకర్త కొడగంటి హరి ప్రసాద్ గౌడ్ .. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకొని ఓడి బియ్యం నూతన వస్త్రాలు సమర్పించారు.. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు.. గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

**పోలీస్ కమీషనర్.....విజయ్ కుమార్....**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



కమిషనరేట్ పరిధిలో పట్టణాలలో, మండల కేంద్రాలలో, ఆయా గ్రామాలలో తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాపుల యజమానులు సంబంధిత ఏసీపీల పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలికంగా ఏర్పాటు చేసే బాణాసంచా షాపుల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని. సూచించారు.ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.దీపావళి పండుగ పురస్కరించుకుని బాణాసంచా విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని సూచించారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**దుబ్బాక,మేజర్ న్యూస్.....**



పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో బుధవారం రోజున అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా , దేశ రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.దేశ సేవలో చిన్నారులు ముందు ఉండాలని దిషానిర్ధేశం చేశారు.

# నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభం.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



మండలంలోని బైరాన్ పల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ని దూల్మిట్ట మండల విద్యాశాఖ అధికారి మీనాంజనేయులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయోగాల బోధన వల్ల విద్యార్థుల్లో ఆసక్తి కలుగుతుందని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కొలుపుల రాములు, బయో సైన్స్ ఉపాధ్యాయులు మద్ది రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి మహిళల పాత్ర అపూర్వమైనది

## ప్రతీ మహిళ గౌరవం, స్వేచ్ఛ, సమాన హక్కులతో ఎదగాలి
## మహిళల సామర్థ్యాన్ని, కృషిని గౌరవించుకుందాం
## - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
## - డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో ఆహార భద్రతను మెరుగుపరచడంలో గ్రామీణ మహిళల పాత్ర మరువలేనుదని బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో మహిళలతో కలిసి అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణుతో కలిసి నిర్వహించిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణు మాట్లాడుతూ... ఓర్పు, నేర్పు, సహనం, సౌశీల్యం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొనే ఔదార్యం, ఏదైనా సాధించే మనోధైర్యం నారీమణుల సొంతమన్నారు. మహిళ అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికలు రూపొందించి ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళాలన్నారు. మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతో పాటు- వారి రక్షణ విషయాన్నీ ప్రభుత్వం పకడ్బందిగా తిసుకొవలన్నారు. ఏ దేశమైనా ఆర్థిక సంవృద్ధి సాధించాలంటే గ్రామాలు, మహిళల పాత్రే కీలకమన్నారు. విశ్వవ్యాప్తంగా సమగ్ర, సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ మహిళామణుల పాత్ర మరవలేనిదన్నారు. అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం నాడు, భారత గ్రామీణ వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళల సామర్థ్యాన్ని, కృషిని మనం గౌరవించుకుందమన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆర్థిక స్వేచ్ఛ మరియు సమాన అవకాశాలను అందించి, వారిని బలోపేతంచేయలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లమ్మ, అనిత, లక్ష్మి, మలవ్వ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే



దుబ్బాక నియోజక వర్గంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్లో బుదవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులెవ్వరు వారి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే మొక్కల కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించాలని రైతులు దళారులకు మొక్కలు అమ్ముకొని ఒక క్వింటాలకు 500 ధర కోల్పోతున్నారని వారు అభిప్రాయపడ్డారు. రైతులెవరు కొద్దిరోజులు ఓపికతో ఉండి మొక్కలను ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం వర్షాల కారణంగా చాలా ఇబ్బందులు ఎదురాయే అవకాశం ఉన్నందున రైతులకు హమాలీలకు లారీ ట్రాన్స్పోర్ట్ వారికి ఎలాంటి ఇబ్బంది కలవకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కోసం రేపు తొగుట లో ఆందోళన

**తొగుట:**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు అనగా గురువారం నాడు ఉదయం 10 గంటలకు తొగుటలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది..ఈ నిరసన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు రైతులు, మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. జీడిపల్లి రాంరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగుట

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**



సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని దూళ్మిట్ట ఎంపీ ఓ మాధవ్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా పిల్లలకు చేతులను శుభ్రపరచుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం దూళ్మిట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆర్టిఐ 2005 చట్టంపై ఎంపీ ఓ మాధవ్ జాదవ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సంఘం ఎన్నిక



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

సిద్దిపేట జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సిహెచ్ పద్మా రెడ్డి ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసచారి, బి. గణేష్ లు, ప్రధాన కార్యదర్శిగా ఏ పున్నేష్, సహాయ కార్యదర్శిగా కే. రాజమల్లు, కోశాధికారిగా భూమ్ రెడ్డి, సలహాదారులుగా అక్రమ్, రాజు, గదన్న, నర్సింలు, సురేష్, ముస్తఫా, మల్లేశం తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పద్మా రెడ్డి మాట్లాడుతూ తన తోటి డ్రైవర్ల సమస్యలపై పోరాడుతారని అన్నారు.

# ఐకమత్యం తోనే మున్నూరు కాపులకు బలం



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఐకమత్యం తోనే మున్నూరు కాపులకు బలమని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఆయన మున్నూరు కాపు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులందరూ హైదరాబాద్ కాచిగూడలోని మున్నూరు కాపు క్యాంపు ఆఫిస్ లో మెంబర్షిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. తద్వారా కులం లోని పేదలకు విద్యా సహాయం, ఆడపిల్లల పెళ్లిళ్లకు ఉచితంగా పుస్తె, మట్టెలు చీరలు, ఇతర అవసరమైన వస్తువులు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్నూరు కాపు సభ్యులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రాజేందర్, ఉడుత గోపాల్, పోతుల బిక్షపతి, బొమ్మల దేవరాజ్, ఉడుత రాములు, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహారాష్ట్ర మహిళాకు దుబ్బాక ప్రభుత్వ దవాఖాన లో అరుదైన ఆపరేషన్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మహారాష్ట్ర నాందేడ్ గ్రామానికి చెందిన జయ 30సంవత్సరాలు గత సంవత్సర కాలం నుండి కడుపు నొప్పి తో బాధ పడుతూ మహా రాష్ట లోని అనేక ఆసుపత్రిలు తిరుగుతే డబ్బులు ఖర్చు అవుతాయాన్ని చెప్పగానే వాళ్ళ బంధువుల ధ్వారా తెలుసుకొని మూడు రోజుల క్రితం దుబ్బాక ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ను కలవగా వైద్య పరీక్షల అనంతరం ఈ బుదవారం రోజున జయ కు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆపరేషన్ చేసి 15సెంటిమిటర్ల ఓవరియన్ మాస్ గడ్డ ను సుమారు 4,కిలోల 100గ్రాముల తొలగించడం జరిగిందని డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం పెషేంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# కేసీఆర్ ప్రాజెక్టు నిర్మిస్తే మీరు కాలువల పూడిక కూడా తీయరా.?

**ఉప కాలువలు నిర్మించకపోవడం అన్యాయం**
**మొక్కజొన్న దాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ఏర్పాటు చేస్తారు..?**
**దాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.**
**తొగుటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**




**తొగుట, అక్టోబరు 15:**

కేసీఆర్ హాయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు నిర్మించి, ప్రధాన కాలువలు నిర్మించి కాళేశ్వరం నుండి నీళ్లు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పాలనలో కనీసం ఉప కాలువల నిర్మాణం లేకపోగా, కాలువలలో పూడిక కూడా తీయడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు..తొగుట వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంకు రైతులపై చిత్తశుద్ధి లేదని రైతులు ఆరుగాళం కష్టపడి పండించిన మొక్కజొన్నలు మద్దతు ధరలేక దళారుల పాలవుతున్నా కొనుగోళు కేంద్రాలు ప్రారంబించడం లేదన్నారు. రేపటిలోగా మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సన్నధాన్యంకు ఇంత వరకు రూ.500 బోనస్ ఇవ్వకపోవడం రైతులను డోకా చేయడమే అవుతుందన్నారు. ఈసారి వర్షాలు విస్తారంగా కురిసాయని వర్షాకాలం పంటల దిగుబడి పెరుగుతుందని, యాసంగి సాగు పెరుగుతుందని రైతులకు విత్తనాలతో పాటు యూరియా ఎరువులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట సాగు పెరిగినప్పుడు ధాన్యం కొనుగోళ్ల సమయంలో ముందస్తు చర్యలు తీసుకోకపోతే రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.. రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకొని గోడాన్ సదుపాయం, రవాణా గురించి చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సహాయం చేసే విషయంలో రాజకీయాలకు తావులేదన్నారు. తెలంగాణ రాక ముందు కరువు మండలాల లీస్టులో తొగుట, రాయపోల్, దౌల్తాబాద్ మండలాలు ఉండేవని కేసీఆర్ వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మించి గోదావరి జలాలు పారించిన తర్వాత కరువు మాయమైందన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకున్నా ఉప కాలువలు లేకపోవడంతో తొగుట మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో సాగునీరు ఉపయోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి కాలువల నిర్మాణం కోసం అసెంబ్లీ లో నీలదీసినా, ప్రభుత్వంకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఇంచార్జి మంత్రులు ఇప్పటికైనా స్పంధించి ఉప కాలువలు పూర్తి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్, మార్కెట్ కార్యదర్శి స్వామి, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్లు కె హరికృష్ణారెడ్డి, కుర్మ యాదగిరి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఐకేపీ ఏపీఎం బాబురావు, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సిరినేని గోవర్ధన్ రెడ్డి, వెల్బుల స్వామి, బక్క కనకయ్య, సుతారి రమేష్, కంది రాంరెడ్డి, బోదనం కనకయ్య, శ్రీశైలం, నర్సెట్టి మల్లేశం, మధుసుదన్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మాదాసు ఆరుణ్ కుమార్, గొడుగు ఐలయ్య, నరెందర్ గౌడ్, బాలరాజు, తగరం ఆశోక్, అంజయ్య, మంగ యాదగిరి, మహేష్, శ్రీనివాస్ గౌడ్, బండారు స్వామిగౌడ్, రమేష్ గౌడ్, సంతోష్, జహంగీర్, రాంబాబుతో పాటు ఐకేపీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.సిరిసిల్లా రాజేశం కుటుంబానికి అండగా ఉంటాం ఆకాల మరణం పొందిన మండలంలోని వెంకట్రావుపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సిరిసిల్లా రాజేశం కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకట్రావుపేటలో ఆయన కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాజేశం లేని లోటు తీరనిదని, వారికి బాసటగా నిలుస్తామన్నారు..

# గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు పంపిణీ

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మండలం పడాలిపల్లి గ్రామంలో బుధవారం గాలి కొట్టు వ్యాధి నివారణకు ఉచిత నిర్వహిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ తెలిపారు. 7వ జాతీయ గాలి కుంటు నివారణ కార్యక్రమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో తూప్రాన్ మరియు మనోహరబాద్ రైతులు అందరూ ఉపయోగించు కొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు తూప్రాన్ మండలం లో ని ఇస్లాంపుర్ గ్రామల్లో అలాగే మనొహరబాద్ లోని పోతారం, జీడిపల్లి గ్రామాలలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. పడాలపల్లి లో 251 నల్ల, 32 తెల్ల పశువులకు, ఇస్లాంపుర్ లో 117 నల్ల , 47 తెల్ల పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగి వ్యక్తి మృతి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ప్రమాదవశత్తు మోటార్ పైపు సరిచేస్తూ మంజీర నదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో చోటు చేసుకుంది. యస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పక్రమొల్ల ఆబేద్ 53 గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట ఎండిపోవడంతో మోటార్ సరి చేయడానికి గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మంజీర నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ మోటర్ పైపు సరి చేస్తూ ఆబేద్ నీతమునిగాడు. ఎంతటికి పైకి రాకపోవడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో వెతికినప్పటికీ మృతదేహం ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం మరోసారి వెతకగా ఆబేదు మృతదేహం లభ్యమైనది. ఆబేద్ భార్య సహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంజెపి విద్యార్థుల ఎంపిక

**కౌడపల్లి మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని తునికి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కాలేజీ, చెందిన ఇద్దరు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయి ఎంపికకు అర్హత సాధించారు. అండర్-17 కబడ్డీ విభాగంలో పరుశు రాం కబడ్డీ, వాలీబాల్ విభాగంలో హేమంత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఆర్సీఓ గౌతమ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాలు టి. హరిబాబు, పీడీ అంజలి , పి.ఇ.టి. కార్తీక్, పి శేఖర్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలలో మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ లో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ ఫణి కుమార్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అండర్ 14 ట్రిబుల్ జంప్ విభాగంలో పదవ తరగతి విద్యార్థి సిద్దార్థ ప్రథమ స్థానం సాధించగా, అండర్ 17 విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నరేందర్ నాయక్ షాట్ పుట్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఆదివాసుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన గిరిజన గురుకులాలలోని అన్ని రంగాలలో రాణిస్తూ చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. తమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపిక కావడం గర్వకారణం అన్నాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పిఈటి ఆంజయ్య, పిడి రామకృష్ణ లను అభినందించాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# మాగంటి సునీత పై చేసిన వాక్యాలకు క్షమాపణ చెప్పాలి



**కొల్చారం మేజర్ న్యూస్**

మాగంటి సునీతపై చేసిన వాక్యము ఖండించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండల లో పర్యటించిన ఎమ్మెల్యే కొల్చారం మండల వరిగుంతం గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు సరి కావని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యలు వెనక్కి తీసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లోకి రావద్దా అని ప్రశ్నించారు తనతో పాటు భర్తను కోల్పోయి రాజకీయాల్లోకి వచ్చిన మహిళలు రాజకీయాల్లోకి వచ్చి మంత్రి పదవులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని తెలిపారు మాగంటి సునీతపై చేసిన వాక్యాలు సరికావని ఆమెపై చేసిన వాక్యము వెనక్కి తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం మాజీ జడ్పిటిసి మేఘమాల సంతోష్ కొల్చారం మండలం బిఆర్ ఎస్ అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు సంతోష్ రావు యువత ఐకాన్ రవితేజ రెడ్డి యాదవ్ గౌడ్ చిట్యాల యాదయ్య నర్సింలు దుర్గ ప్రసాద్ గౌడ్ మనోహర్ యువత విభాగం వివిధ గ్రామాల అధ్యక్షులు శ్రీకాంత్ సోమ నర్సింలు బిఆర్ ఎస్ పార్టీవివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ అధికారం కోసం ఉద్యమిద్దాం

## మెదక్ జిల్లా బీసీ నాయకులు మెట్టు గంగారం



**రామాయంపేట మేజర్ న్యూస్**

,, బీసీ రాజ్య అధికార ము కోసం మరో కోసంతెలంగాణ ఉద్యమంల ఉద్యమించాలని మెదక్ జిల్లా బిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం కోసంమ అధ్యక్షుడు మెట్టు గంగారం పిలుపునిచ్చాడు 42 శాతం బీసీ రిజర్వేషన్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఎన్నికల రిజర్వేషన్ పై స్టే రావడం పట్ల రిజర్వేషన్లు తో ఎన్నికలు ఆగిపోవడం విచారకరమన్నారు అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం తరతరాలుగా బీసీలను అణచివేయడం జరుగుతుందన్నారు దేశంలోనూ రాష్ట్రంలోనూ అత్యధిక జనాభా గల బీసీలకు రాజ్యాంగబద్ధంగా భవిష్యత్తుగా 45% రిజర్వేషన్ అవసరమన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లు తేవడం ఆమోదించడం జరిగిందన్నారు కానీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకోవడం కోర్టుకు వెళ్లడం నిలిపివేయడం జరిగిందన్నారు గతంలో కూడా 33% రిజర్వేషన్ బీసీలకు అందకుండా జరిగిందన్నారు ఇలాంటి కుట్రలను ఇక ముందు సహించేది లేదని బీసీలంతా ఐక్యమత్యంతో శాతం రిజర్వేషన్ కోసం పోరాటాలన్నారు జాతీయ బీసీ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ ఈనెల 18న జరగవలసిన రాష్ట్ర బంద్కు బీసీలు అన్ని కుల సంఘాలు విద్యార్థి ప్రజా సంఘం నాయకులు వ్యాపార సంస్థలు సహకరించి బంధు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సుంకోజి దామోదర్ మాట్లాడుతూ ఇదే సరైన సమయం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బీసీలు అంత సహకరించి బిల్లు వచ్చే వరకు 42 శాతం అందరు కలిసి పోరాడాలన్నారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,మెదక్ బీసీ జేఏసీ అధ్యక్షులు పట్నం చంద్రశేఖర్,కోశాధికారి సుంకోజు దామోదర్ చారి,ప్రధాన కార్యదర్శి భూమ కిషన్,మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు మామిడి సిద్ధరాములు,మండల అధ్యక్షులు ఉడుత రాజేష్,మెదక్ యువజన అధ్యక్షులు పోచమ్మల గణేష్,ఉపాధ్యక్షులు చింతల శేఖర్ యువజన మండల అధ్యక్షులు అల్లాడి వెంకటేష్,రామాయంపేట పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము,మెదక్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుమార్ పద్మశాలి సంఘం నాయకులు మద్దెల రమేష్,మోహన్,పట్టణ సగర సంఘం అధ్యక్షులు అజయ్ సాగర్ మరియు వినయ్ సాగర్ రజక సంఘం నాయకులు నారాయణ బీసీ జిల్లా నాయకురాలు పోచమ్మ అశ్విని శ్రీనివాస్ ప్రగతి ధర్మారం అధ్యక్షులు పీట్ల శ్రీశైలం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తులరేణుక, ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కలచ్చు గారి రాజిరెడ్డి, మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మంగలి లక్ష్మణ్,బాస రాములు,గజం రాజు,రవీందర్ రెడ్డి,డీలర్ రాజు,మేకలరాజు,ఉషన్న శంకర్,బత్తుల రాజు,భూరాని లక్ష్మీ నర్స్,కుంచలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ. అడిషనల్ ఎస్పీ లకు సన్మానం.

**రామాయంపేట మేజర్ న్యూస్**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ను , అడిషనల్ ఎస్పీ %ూ%. మహేందర్ , మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ లను సభ్యులు ఘనంగా సన్మానించారు.. అక్టోబర్ 21వ తేదీ పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసే విషయంలో జిల్లా ఎస్పీ, ఏఎస్పీలను వారు మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు.. అమరవీరుల పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జిల్లా ఎస్పీ హెడ్ క్వార్టర్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని ఎస్పీ డివి శ్రీనివాస్ రావు సూచించారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం అందుబాటులో ఉంటుందని వారు ఎస్పీ దృష్టికి తీసుకోవచ్చారు. అవసరమైన వారికి రక్తం అందుబాటులో ఉంటుందా? అని ఎస్ పి ప్రశ్నించారు.రక్తదాతల సమూహం కు సంబంధించిన ఒక గ్రూపును క్రియేట్ చేస్తే బాగుంటుందని ఎస్పీ అభిప్రాయం వ్యక్తం చేశారు.. అనంతరం మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్ సభ్యులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ. ఎంసీ మెంబర్లు యాదగిరి, ప్రసాద్ తదితరులు ఉన్నారు



# బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని భాకీ కార్డుల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో 6 గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో తిప్పనగుల్ల మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్,యాదగిరి, నాయకులు గోపరి ఎల్లం, రాజ్యం,రవి,లింగం, చంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.